# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త






## కల్యాణ వెంకన్న ఆలయం ముస్తాబు

చంద్రగిరి, డిశంబర్ 29 ప్రభాతవార్త:





శ్రీనివాస మంగాపురంలో వెలసి యున్న శ్రీ కల్యాణవెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో 'వైకుంఠ ఏకాదశి","జనవరి ఫస్ట్"కు ముస్తాబు చేశారు. హిందువులకు అత్యంత పవిత్రమైన పండుగలలో ఒకటైన వైకుంఠఏకాదశితో పాటు ఆంగ్ల నూతన సంవత్సరాది కలసి రావడంతో భక్తులను విశేషంగా ఆకర్షించే రీతిన విద్యుద్దీపాలంకరణలు, పుష్పాలంకరణలతో ఆలయాని ౧ సుందరంగా తీర్చిదిద్దారు.

## వెంకటగిరి, దక్కిలి, బాలాయపల్లి మండలాలు శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్లోకి 31 గోజిట్ పబ్లికేషన్

వెంకటగిరి, డిసెంబర్ 29, ప్రభాతవార్త



వెంకటగిరి, దక్కిలి, బాలాయపల్లి మండలాలను శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్లో కలిపే ప్రతిపాదన పరిశీలనలో ఉంది. ఇప్పటివరకు ఈ మూడు మండలాలు గూడూరు డివిజన్లో ఉన్నాయి. గూడూర్ డివిజన్ను నెల్లూరు జిల్లాలో కలపడంతో ఈ మూడు మండలాలను తిరుపతి జిల్లాలోనే ఉంచారు. మొదట వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి మండలాలను శ్రీకాళహస్తి డివిజన్లో కలపాలన్న ప్రతిపాదన జరిగింది. అయితే గూడూరు డివిజన్లోనే ఈ మూడు మండలాలను ఉంచాలని నిర్ణయించారు. మరల శ్రీకాళహస్తి డివిజన్లో కలపాలన ప్రతిపాదన జరుగుతోంది. ఈ మూడు మండలాల్లో తిరుపతి జిల్లాలోనే ఉన్నాయి.

# వైకుంఠాన్ని మరిపిస్తున్న కలియుగక్షేత్రం

## చక్కటి ఏర్పాట్లు-పరవశిస్తున్న భక్తులు -ఆనందంతో సామాన్య భక్తులు వైకుంఠద్వార దర్శనం












తిరుమల,డిసెంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:

దేవలోకంలో వైకుంఠాన్ని తలపించేలా కలియుగక్షేత్రం తిరుమలను టిటిడి అధికారులు అద్భుతంగా ఫల,పుష్ప అలంకరణలు, విద్యుద్దీపకాంతులతో చక్కగా తీర్చిదిద్దారు. అన్నిటికంటే మించి తిరుమల ఆలయం మహద్వారం పైభాగాన పాలకడలిలో శ్రీమహావిష్ణువు,లక్ష్మీదేవి కొలువైనరీతిలో అద్భుత భంగిమలతో తీర్చిదిద్దారు. ఆలయం ముందు సాక్షాత్తు శ్రీరంగాన్ని తలపించేలా రంగనాథస్వామి ఆలయ సెట్టింగ్స్,లోపల రంగనాథస్వామి, గోదాదేవిల ప్రతిరూపాలు అద్భుతంగా నిలిచాయి.తిరుమలకు వచ్చిన దర్శనం టోకెన్ లేని భక్తులు ఈ ఆలయాన్ని సందర్శించి మోక్షం పొందుదామని అనుభూతి కలుగుతోంది. ఆలయంలోపల, వెలుపల అష్టలక్ష్ముల ప్రతిరూపాయలు, దశావతారాలు,సువాసనల పుష్పాలతో బంగారువాకిలి, ఆనందనిలయం, వెండివాకిలి, ధ్వజస్తంభం, బలిపీఠం,మహద్వారం ,గోపురం ప్రాంతాలను ఆధ్యాత్మిక అనుభూతి కలిగించేలా తీర్చిదిద్దారు. ఇక వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం వేకువజామున 2గంటలకు మొదలైన ప్రోటోకాల్ ప్రముఖుల దర్శనాలు ఐదుగంటల వరకు సాగాయి. ఆ తరువాత ముందుగా నిర్దేశించిన సమయం ప్రకారం సామాన్యభక్తుల ఆన్లైన్ టోకెన్లుకలిగిన భక్తులను ఆలయంలోనికి అనుమతించారు. సామాన్యభక్తులు వెంకన్న దర్శనంతో బాటు వైకుంఠద్వార దర్శనం ప్రశాంతంగా చేసుకుంటున్నారు. తిరుమలలో సామాన్యభక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చక్కటి ఏర్పాట్లు చేశారు. క్యూలైన్లలో, కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు నిరంతరాయంగా టీ,పాలు, అల్పాహారం, అన్నప్రసాదాలు పంపిణీ చేసేలా చూస్తున్నారు. తిరుమలగిరులు గోవిందనామంతో మారుమ్రోగుతున్నాయి. భక్తులకు సంతృప్తికరంగా వైకుంఠ ద్వార దర్శనం టిటిడి అధికారులు చేయిస్తున్నారు. రోజుకు 60వేలమంది భక్తులకు దర్శనం చేయించేలా ప్రణాళికలు సిద్ధం చేసి టోకెన్లు జారీచేశారు. భక్తులు వైకుంఠద్వారంలో వేంకటేశ్వరుని దర్శించుకునేలా ఏర్పాట్లు జరిగాయి.వైకుంఠద్వార దర్శనాలు సామాన్యభక్తులకు మరింత సులభతరంగా కల్పించడమే ధ్యేయంగా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసేలా చూస్తున్నారు.

## వైకుంఠ దర్శనాలకు భారీగా తిరుపతిలోనే భక్తులు





తిరుమల,డిసెంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:

ధనుర్మాసంలో తిరుమల ఆలయంలో నేటి నుండి జనవరి 8 వరకు పదిరోజుల పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాల్లో తొలి మూడురోజులు నేడు, రేపు,ఎల్లుండి వరకు పూర్తిగా టోకెన్ ఉన్న భక్తులకే దర్శనాలు కల్పిస్తారు. అందుకు తగ్గట్లు టిటిడి అధికారులు పూర్తి ఏర్పాట్లుచేశారు. సౌకర్యాలు కల్పించారు. అయితే షరామామూలుగానే తమిళనాడు, కర్నాటక, తెలుగురాష్ట్రాల నుండి భక్తులు భారీగా తిరుపతికి చేరుకున్నారు. సోమవారం మధ్యాహ్నం నుండి రాత్రి వరకు ప్రైవేట్ వాహనాల్లో, మినీ లారీల్లో, వ్యాన్లలో ముందుగానే తిరుపతికి భారీ సంఖ్యలో భక్తులు చేరుకున్నారు. తిరుపతిలో నిండిన భక్తులతో చిన్నాచితకా లాడ్జీలు కూడా గదులు పూర్తిగా నిండిపోయాయి. సాయంత్రానికి భక్తులతో కిటకిటగా మారిపోయింది.

### -తిరుమలలో భారీగా విఐపిలు:

మంగళవారం వేకువజామున వైకుంఠద్వార దర్శనం తెరచుకోవడంతో ,రాజ్యాంగపరిధిలోని విఐపిలు సుప్రీంకోర్టు, రాష్ట్రహైకోర్టు న్యాయమూర్తులు, జిల్లా జడ్జిలు,తెలంగాణ సిఎం రేవంత్రెడ్డి కుటుంబంతో రావడం,రాష్ట్రమంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్ , ప్రజాప్రతినిధులు భారీగా సోమవారం రాత్రికి తిరుమలకు చేరుకున్నారు.

## పటిష్ట వ్యూహం...పక్కాప్రణాళికలతో

# ప్రశాంతంగా తిరుమల

### -వైకుంఠ ద్వార దర్శనాలకు సామాన్యులు సిద్ధం





తిరుమల,డిసెంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:

ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠఏకాదశి,ద్వాదశి ఘడియల్లో వైకుంఠద్వార దర్శనం కోసం జారీచేసిన ఆన్లైన్ టోకెన్లు పొందిన భక్తులు తిరుమలకు చేరుకోవడంతో అంతటా ప్రశాంతవాతావరణం నెలకొంది. సోమవారం రాత్రికి నేటి ఉదయం ఇడిప్ స్లాట్ టోకెన్లు ఉన్న భక్తులు చేరుకోవడంతో వారంతా వైకుంఠమ్ 2క్యూలైన్లోకి వెళ్ళారు. ఈ క్యూలైన్లను సోమవారం రాత్రి టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడు, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సివిఎస్ఒ మురళీకృష్ణతో కలసి అనేక ప్రాంతాలను తనిఖీ చేశారు. భక్తులను నియంత్రించడమేగాక ప్రశాంతావాతావరణం నెలకొల్పారు. ఆన్లైన్లో టోకెన్లు అందుకున్న సామాన్యభక్తులు తిరుమలకు భారీగా చేరుకున్నారు. సాయంత్రం 6గంటలకు వణికిస్తున్న చలికి సామాన్య భక్తులు గోవింద గోవింద నామంతో ఆలయం వద్ద అలంకరణలతో ముగ్ధులయ్యారు. తిరుమల, తిరుపతిలో పక్కావ్యూహంతో, పటిష్ట ప్రణాళికలతో టిటిడి అధికారులు,పోలీసు అధికారులు కసరత్తుతో వ్యూహాత్మకంగా కార్యాచరణ రూపొందించి, క్యూలైన్లు ఏర్పాటు, పోలీసు,టిటిడి విజిలెన్స్ సిబ్బంది నియామకంతో భక్తులకు సాఫీగా క్యూలైన్లోనికి చేరుకుంటున్నారు. ప్రవేశ,నిష్క్రమణ ద్వారాలను పటిష్టంగా నిర్వహించేలా చూస్తున్నారు. చాలావరకు భక్తులు ఆన్లైన్లో టోకెన్లు అందుకోలేక దర్శనానికి రావడానికి సాహసం చేయలేదనేది తెలుస్తోంది. తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు తొలి నుండి పక్కా వ్యూహంతో క్యూలైన్లను, భక్తులను క్రమబద్ధీకరించడంలో అంతా సాఫీగా నడుస్తోంది.

## తిరుపతితో అనుబంధం....

# రైల్వే కోడూరుకు కొత్త దిశ?

### తిరుపతి జిల్లాలో రైల్వే కోడూరు చేరికపై అనుకూల స్పందన

తిరుపతిరూరల్ - ప్రభాతవార్త:

రాయలసీమలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న రైల్వే కోడూరు నియోజకవర్గం ...ఉద్యాన పంటలకే ప్రసిద్ధే కాకుండా మంగంపేట గనులు, ఎర్రచందనం, ఖనిజ వనరులు, వ్యవసాయ ఆధారిత జీవన విధానం కలిగిన రైల్వే కోడూరు నియోజకవర్గం తిరుపతి జిల్లాలో కలవాలనే చర్చతో కొత్త చరిత్రకు నాంది పలుకుతుంది. రైల్వే కోడూరు నియోజకవర్గం అనగానే ముందుగా గుర్తుకొచ్చేది మామిడి, బొప్పాయి, అరటి, వేరుశనగ,టమోట వంటి ఉద్యాన పంటలు. దేశ వ్యాప్తంగానే కాకుండ విదేశాలకు మంగంపేట బేరైటీస్ ప్రసిద్ధి. రైల్వే కోడూరు ప్రజల దైనందిన జీవనం పరిశీలిస్తే ఒక నిజం స్పష్టంగా నిశితంగా కనిపిస్తుంది. ఏ అవసరం వచ్చినా తిరుపతికే ప్రజలు పయణం. ఉన్నత మైన విద్య, మెరుగైన వైద్యం, గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్, వ్యాపార అవసరాలు, నిత్యవసరాలు, కూరగాయలు కూడా తిరుపతి నుంచే దిగుమతి చేసుకుంటారు. నిత్యం వేలాది మంది రైల్వే కోడూరు నియోజకవర్గం నుంచి బస్సులలో, రైళ్ళలో, వ్యక్తిగత వాహనాలలో తిరుపతికి రాకపోకలు సాగిస్తుంటారు. రైల్వే కోడూరు నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం..ఎస్సీ, ఎస్టీ, బి.సి. మైనార్టీ వర్గాల జనాభ అధికంగా దాదాపు 2.5లక్షలకు పైగ జనాభ కలిగి ఉంది. బ్రిటిష్ పాలనలో కాలంలో ఏర్పాటైన రైల్వే స్టేషన్ కారణంగా ఈ ప్రాంతానికి రైల్వే కోడూరు అనే పేరు వచ్చినట్లు సమాచారం. పరిపాలన, రాజకీయ, సాంస్కృతికంగా రైల్వే కోడూరు నియోజకవర్గానికి కడప జిల్లాతో గాఢమైన అనుబంధం ఉంది. విద్య, వైద్యం ఉపాధి అవసరాలకు కోసం కోడూరు ప్రజలు తిరుపతిని ఆశ్రయిస్తుంటారు. తిరుపతిజిల్లాలో రైల్వే కోడూరు నియోజకవర్గం చేరిక వల్ల ఆ నియోజకవర్గ ప్రజలకు అనేక ప్రయోజనాలు చేకూరనున్నాయి. వైద్య, విద్య సేవలకు మరింత సులభ ప్రాప్యత,, రోడ్డు రవాణా మౌలిక వసతుల అభివృద్ధి వేగవంతం, ఉద్యాన పంటలకు మార్కెటింగ్, కోల్ట్ స్టోరేజ్ అవకాశాలు కలుగుతాయి. మంగంపేట ఖనిజం, ఎర్రచందనం వంటి వనరులపై సమర్థ నిర్వాహణ, పర్యాటక-ఆధ్యాత్మిక అభివృద్ధికి కొత్త అవకాశాలు రానున్నాయి.

**రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజల ఏక స్వరంతో హర్షధ్వానాలు**

గ్రామాలు, మండల కేంద్రాలు, పట్టణాల్లో వినిపిస్తున్న స్వరం ఒక్కటే..." మా జీవితం తిరుపతితోనే నడుస్తోంది.....పరిపాలన కూడా తిరుపతితోనే ఉంటే మాకు మేలు" అంటున్నారు. వ్యాపారులు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులతో పాటు సమాజంలోని ప్రజలందరూ చేరికను స్వాగతిస్తున్నారు.

# ముగిసిన భారతీయ విజ్ఞాన సమ్మేళనం




తిరుపతి విద్య,డిసెంబర్ 29 ప్రభాత వార్త

జాతీయ సంస్కృ వర్సిటీ వేదికగా గత నాలుగు రోజులుగా జరిగిన భారతీయ విజ్ఞాన సమ్మేళనం సోమవాసరం తో ఘనంగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ఐఐటి గాంధీనగర్ ఆచార్యులు రాఘవనరసింహన్ తిరునారాయణన్, ముంబై ఐఐటీ ప్రొఫెసర్ సుబ్రహ్మణియన్ ఇండోర్ ఐఐటీ ప్రొఫెసర్ జీఎస్ మూర్తి పలువురు నిపుణులు పాల్గొని ప్రసంగించారు. ఖగోళ గణితవిజ్ఞానం, సిద్ధాంత వేదాంగ జ్యోతిషం, పరిపూర్ణ ఆరోగ్యవిజ్ఞానం, వాస్తువిజ్ఞానం, భాషావిజ్ఞానం, సంప్రదాయవైద్య విజ్ఞానం, వ్యవసాయం, పశుపాలన విజ్ఞానం, నిర్వహణవిజ్ఞానం, ధాతువిజ్ఞానం, శక్తి వనరుల సంరక్షణ విజ్ఞానం, జీవవైవిధ్యం, పర్యావరణ పరిరక్షణ విజ్ఞానం, వాతావరణ సముద్ర విజ్ఞానం, భారతీయ కళావిజ్ఞానం వంటి వివిధ అంశాలపై 700 మంది అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు తమ పోస్టర్స్ను ప్రదర్శించి వాటిని విశ్లేషించారు. ఈ సందర్భంగా భారతీయ జ్ఞాన పరంపరను, విజ్ఞానాన్ని ప్రపంచానికి అందించిందో తెలియజేస్తూ, సంస్కృతంలో ఉన్నటువంటి శాస్త్రజ్ఞానాన్ని ఆధునిక టెక్నాలజీని వాటికి సమన్వయిస్తూ ముందుకు సాగాలని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.విజ్ఞాన భారతి జాతీయ కార్యదర్శి. ఈ భారతీయ విజ్ఞాన సమ్మేళనం కన్వీనర్ కొంపెల్ల సుబ్బరాయ శాస్త్ర మాట్లాడుతూ భారతీయ విజ్ఞానానికి మూలమైన సంస్కృత శాస్త్రసాహిత్యాలను 62 సంవత్సరాలుగా బోధిస్తున్న సంస్కృత విశ్వవిద్యాలయం వేదికగా జరగటం విశేషం అన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ వందనసమర్పణ చేశారు. వందేమాతరం ఆలాపనతో ఈ సమ్మేళనం ముగిసింది.ఈ సందర్భంగా విజ్ఞాన సదస్సుకు సంబంధించిన బ్రోచర్ను ఆవిష్కరించారు. అనంతరం పలు అంశాలపై సదస్సులో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## నాయకనేరిలో పంటలపై ఏనుగుల దాడి

వి.కోట, డిసెంబర్ 29 ప్రభాతవార్త:



మండల పరిధిలోని బోయచిన్నాగనపల్లె పంచాయతీ నాయకనేరిలో ఏనుగుల దాడిలో కొబ్బరి చెట్లు,ఇతర పంటలు ధ్వంసమయ్యాయి.నాయకనేరి గ్రామం గోవిందరాజులు కు చెందిన వ్యవసాయ పొలంలోకి ఆదివారం రాత్రి చొరబడిన రెండు ఏనుగులు కొబ్బరి చెట్లను ధ్వంసం చేశాయి.ఆదివారం రాత్రి అటవీ ప్రాంతం నుంచి పంట పొలాల్లోకి జొరబడ్డ రెండు ఏనుగులు పొలాల గట్లు పై నాటిన సుమారు 20 కొబ్బరి చెట్లను పూర్తిగా విరిచిపడేసాయి.అలాగే అక్కడున్న పశుగ్రాసాన్ని తిని తొక్కి నష్టపరిచాయి. వాటికి అనుసంధానంగా ఉన్న పైప్లైన్ బ్యారెల్ను సైతం ధ్వంసం చేశాయి. ఏనుగుల దాడిలో నష్టపోయిన రైతులకు పరిహారం ఇప్పించాలని బాధితులు కోరుతున్నారు. గత ఏడాదిగా అటవీ సరిహద్దుల్లో ఏనుగులు దాడులు లేక ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో తిరిగి ఏనుగుల దాడులు మొదలవడంతో అడవి పక్కనున్న రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

## వైకుంఠ ఏకాదశికి ముస్తాబైన శ్రీకల్యాణ వేంకన్న ఆలయం

తిరుపతిరూరల్,డిసెంబర్29 ప్రభాతవార్త:





వైకుంఠ ఏకదశి పర్వదినాన తుమ్మలగుంట శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామిని దర్శించి...వైకుంఠ ద్వార ప్రవేశం చేసి పునీతులు కావాలని ఆలయ నిర్వాహణ కమిటీ సభ్యులు చెవిరెడ్డి మోహిత్రెడ్డి భక్తులకు ఆహ్వానం పలికారు. సోమవారం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భక్తుల రాకకోసం ఆలయ సమీపంలో సప్తద్వారాలు ఎదురు చూస్తున్నాయని, ఆలయం లోపల వైకుంఠ ద్వారం విశేషంగా ఆకట్టుకుంటోందన్నారు. దేశ, విదేశాల నుంచి తీసుకువచ్చిన పుష్పాలతో ఎంతో శోభాయమానంగా అందంగా అలంకరించినట్లు తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి వచ్చిన 30మంది కళాకారులు తమ నృత్య ప్రదర్శనలతో భక్తులను అలరించనున్నారని తెలిపారు. నిత్యం గోవింద నామ స్మరణలతో భక్తులను కటాక్షించేలా ప్రత్యేక సౌండ్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత 18సంవత్సరాలుగా వైకుంఠ ఏకాదశి వేడుకలను తన తండ్రి చెవిరెడ్డి భాస్కర్రెడ్డి చేతుల మీదగా జరిగినప్పటికీ..చంద్రబాబు ప్రభుత్వ రాజకీయ కుట్రలతో అక్రమంగా తన తండ్రి జైల్లో పెట్టారని ఆవేదన వ్యక్తం చేసారు. తన తండ్రి భాస్కర్రెడ్డి ఆదేశాల మేరకు భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా వైకుంఠ ద్వార దర్శన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎస్పీ సుబ్బరాయుడు పటిష్ట బందోబస్తే ఏర్పాట్లు చేస్తున్నారని...దాదాపు 60మంది పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సమావేశంలో మాజీ సర్పంచ్ జయచంద్రారెడ్డి, మాజీ ఎంపిటిసి సుధాకర్రెడ్డి, గోపాల్రెడ్డి, తంభిరెడ్డి, ఎద్దుల చంద్రశేఖర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శివయ్య సేవలో అతిథుల తాకిడి: స్వామి గర్భగుడి వద్ద ఇఓ తిష్ట



శ్రీకాళహస్తి,డిసెంబర్ 29 ప్రభాతవార్త

శివయ్యకు ప్రీతిపాత్రమైన సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిట కిట లాడింది.ఓవైపు విఐపిల తాకిడితో ఆలయం ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు సదుర్శనం కోసం స్వామి గర్భగుడివద్ద ఇఓ బాపిరెడ్డి తిష్టవేసారు.దాంతో దళారుల ఆగడాలకు కొంత కట్టడి ఏర్పడింది. అంతరాలయ దర్శనాలను సోమవారం రద్దీ చోటు చేసుకుంది.ఆలయాధికారులు అందించిన సమాచారం మేరకు సోమవారం సాయంత్రానికి సుమారు 30వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు

### అంచనాలకు మించి భక్తులతో కిట కిట

ప్రకటించారు.మంగళవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులు అక్కడ ఆలస్యం కావటంతో శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకోవటానికి వచ్చారు.దాంతో రద్దీ ఏర్పడింది.సోమవారం మాజీ మంత్రి కనుమూరిబాపిరాజు, మాజీ ఎంపి గోకరాజు గంగరాజు కుటుంబసమేతంగా హాజరయ్యారు.ఆలయంలో నిర్వహించే అభిషేకాల్లో పాల్గొన్నారు. తరువాత అంతరాలయ దర్శనంచేసుకున్నారు.వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద ఎఇఓ మోహన్ ఎపిఆర్ఓ రవిపర్యవేక్షకులు నాగభూషణం యాదవ్, ఎపిఆర్ఓ శేఖర్బాబు, టిడిపి యువ నాయకుడు లక్కమనేని మధు,మాజీ కౌన్సిలర్ రవిలు స్వాగతం పలికారు.

**పోటెత్తిన అతిథులు:**

తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ పుల్లా కార్తీక్, కలకత్తాకు చెందిన రిటైర్డ్ జడ్జి జస్టిస్ శ్రీనివాస శ్రీవాత్సవ్, తెలంగాణకు చెందిన జడ్జి జస్టిస్ రామకృష్ణారెడ్డిలు ఆలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ సివై సోమయాజులు,ఎస్పిఆర్బి డైరెక్ట జనరల్ ఆర్కె మీనా,అలహాబాద్ హైకోర్టుజడ్జి జస్టిస్ నీరజ్ తివారి,కర్నూల్ జిల్లా ప్రిన్సిపల్ జడ్జి కబర్తి రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు.వైజాగ్కు సంబంధించిన ఎంఎల్సి వరుదు కళ్యాణిలు కుటుంబ సమేతంగా హాజరై స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.అతిథులకు ప్రోటోకాల్ ఎఇఓ మోహన్, ఆలయ ఎఇఓ విద్యాసాగర్రెడ్డి, ఆలయ పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్,శ్రీనివాసులు,టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి,సుదర్శనం నాయుడు,హరికృష్ణలు పర్యవేక్షించారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న టిప్పర్

### మహిళ మృతి, మరొక మహిళకు తీవ్రగాయాలు

తిరుపతి, డిసెంబర్ 29 ప్రభాతవార్త

గరుడ వారధి ఫ్లైఓవర్ లోని లక్ష్మీ మ్మపురం సర్కిల్ పైన ఘటన.మృతురాలు భగత్ సింగ్ నగర్ కు చెందిన శ్యామల (53)గా గుర్తింపు. గాయపడిన రూప అనే మహిళను ఆసుపత్రికి తరలింపు. టిప్పర్ డ్రైవర్ ను అదుపులోకి తీసుకుని ఈస్ట్ పోలీస్ స్టేషన్ కు తరలింపు. ప్రమాద ఘటన స్థలానికి చేరుకున్న ఈస్ట్ సిఐ శ్రీనివాసులు,ఎస్సై హేమాద్రి విచారిస్తున్నట్లు తెలుస్తోంది.

## దివ్యాంగ విద్యార్థినికి ట్రైసైకిల్ పంపిణీ

కుప్పం, డిసెంబర్ 29 ప్రభాతవార్త



నడిమూరు జడ్పీహైస్కూల్‌లో ఆరో తరగతి చదువుతున్న దివ్యాంగురాలైన విద్యార్థిని మౌనీషాకు కుప్పం శ్రీ సత్యసాయి సేవా సంస్థల కన్వీనర్ నాగేంద్రకుమార్ ట్రైసైకిల్‌ను అందజేశారు. ఈ బాలిక జోగిండ్లు గ్రామం నుంచి పాఠశాలకు వచ్చేందుకు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆమె అవసరార్థం ట్రైసైకిల్‌ను అందించినట్లు నాగేంద్రకుమార్ తెలిపారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలిచిన పిల్లలకు బహుమతులు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధిలో వాజ్‌పేయి పాత్ర కీలకం

కుప్పం, డిసెంబర్ 29 ప్రభాతవార్త



దేశాభివృద్ధిలో దివంగత ప్రధాని వాజ్‌పేయి పాత్ర ఎంతో కీలకమని బిజెపి కుప్పం ఇన్‌చార్జ్, ఒన్స్కోడైరెక్టర్ తులసినాథ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో అటల్ స్మృతి సమ్మేళన్ కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా తులసినాథ్ మాట్లాడుతూ దేశంలో ఎన్నో సంస్కరణలుతెచ్చిన మహనీయుడు వాజపేయి అని ఆయన హయాంలో ఐటి, కమ్యూనికేషన్ రంగాలు పురోగతి దిశగా నడిచాయనా న్నారు. దేశాన్ని ముందుండి నడిపిన సమర్థనాయకత్వం వాజ్‌పేయిదేనని ఆయన అజాత శత్రువు అన్నారు. కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ సభ్యుడు కాశీనాథ్, మండల అధ్యక్షులు వడివేలు, గజేంద్ర, రామచంద్ర పాల్గొన్నారు.

## విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్‌పెంచుకోవాలి

కుప్పం, డిసెంబర్ 29 ప్రభాతవార్త



విద్యా ర్యర్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని తిరుపతి ఎస్వీయు మాజీ ఉపకులపతి ఆచార్య రాజే ంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్‌లో డిజిటల్ యుగంలో ఆంగ్లభాష్య ప్రాముఖ్యతపై జరిగిన సదస్సుకు ఆయనముఖ్యఅతిథిగా హాజరయ్యారై ప్రస ంగించారు. విద్యార్థులు టెక్నాలజీ, సామాజిక మాధ్యమాలను ఆ ంగ్లభాషతో అనుసంధానం చేస్తే ఫలితాలు అద్భుతంగా ఉంటాయన్నారు. ప్రిన్సిపాల్ రామకృష్ణరావు మాట్లాడుతూ ఆంగ్లభాషలో నైపుణ్యం సాధిస్తే ఉద్యోగవకాశాలు బాగా లభిస్తాయన్నారు. కార్యక్రమంలో హెచ్ఒడి డా॥ సయ్యద్ హుసేన్, ద్రవిడ వర్సిటీ సహాయ ప్రొఫెసర్ డా॥ మురళీకృష్ణారెడ్డి, గణిత అధ్యాపకులు ప్రవీణ్‌కుమార్, సీనియర్ అధ్యాపకులు బాపూజీనాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారంకే రీసర్వే : తహశీల్దార్

కుప్పం, డిసెంబర్ 29 ప్రభాతవార్త



గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారంకే ప్రభుత్వ ఆదేశాలతో రీసర్వే చేపడుతున్నట్లు తహశీలా ్దర్ చిట్టి బాబు పేర్కొన్నారు. సోమవారం అడవిముల కలపల్లి గ్రామంలో జరిగిన గ్రామసభలో ఆయన ప్రసంగించారు.రీసర్వే ద్వారా రైతుల భూములను ఖచ్చితంగా గుర్తించి వాటికి హద్దులు నిర్ణయించడంతో పాటు ప్రభుత్వ రాజముద్రతో రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు అందించడం జరుగుతుందన్నారు. రైతులు పొలాల వద్ద అందుబాటులో ఉండి రీ సర్వేకు సహకరించాలని కోరారు.కార్యక్రమంలో మొదలియార్ కార్పోరేషన్‌డైరెక్టర్ చెక్కునత్తం మణి, యువత అధ్యక్షుడు కనకరాజు, తిమ్మప్ప, విఆర్వో మహేష్, మౌనిక రైతులు పాల్గొన్నారు.

## సిఐటియు 18వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయండి

- చలో విశాఖ" గోడ పత్రికల ఆవిష్కరణ



**వరదయ్యపాలెం, డిసెంబర్ 29, ప్రభాతవార్త** విశాఖపట్నంలో ఈనెల 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు జరిగే అఖిలభారత సిఐటియు 18వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ వరదయ్యపాలెంలో చలో విశాఖ గోడపత్రికలను సిఐటియు నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్దన్, సిఐటియు సత్యవేడు ప్రాంతీయ కార్యదర్శి మెలుగు రమేష్‌లు మాట్లాడుతూ విశాఖపట్నంలో జరుగుతున్న సిఐటియు అఖిలభారత మహాసభలు చివరి రోజు అయిన జనవరి 4వ తేదీ ఆర్కే బీచ్‌లో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభలో కార్మిక వర్గం, రైతులు, వ్యవసాయ కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ధనంజయులు, ఐఎఫ్టియు నాయకులు కృష్ణమూర్తి, అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు శాంతి, కెవిపిఎస్ మండల కార్యదర్శి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## భూ రీసర్వేపై గ్రామసభ

వరదయ్యపాలెం, డిసెంబర్ 29, ప్రభాతవార్త

వరదయ్యపాలెం మండలంలోని మరదవాడ, కరి పాకం గ్రామంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రవేశపెట్టిన రీ సర్వే విషయం పై తెలిపిన గ్రామాల్లో గ్రామసభ సోమవారం నిర్వహించారు. ఇందులో గ్రామస్తులు భూమిపై పలు సమస్యలు ఉన్నవని తాసిల్దారుకి విన్నపించుకున్నారు. వచ్చే సంవత్సరం 2026 రెండవ తేదీ జనవరి 2న రి సర్వే పూర్తిస్థాయిలో పై తెలిపిన గ్రామలలో ప్రారంభమవుతుందని గ్రామస్తులకు తెలియజేసారు. వరదయ్య పాలెం తాసిల్దార్ సుధీర్ రెడ్డి సదరు విషయమై ప్రజలు అందరూ రీ సర్వేలో మీ యొక్క భూమి సరిహద్దులు చూపి, భూ సమస్యలను పరిష్కరించవలసిందిగా తెలిపారు. వరదయ్యపాలెం తాసిల్దార్ సుధీర్ రెడ్డి, మండల సర్వే వెంకట రమణయ్య, వీఆర్వోలు రవి రెడ్డి, మాధవి, నాగేంద్ర,పాల్గొన్నారు.

## విద్యతోనే అభివృద్ధి సాధ్యం - కార్పోరేషన్ డైరెక్టర్ రంగనాథ్

వి.కోట, డిసెంబర్ 29 ప్రభాతవార్త

విద్యతోనే అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర వేర్‌హౌస్ కార్పొేంషన్ డైరెక్టర్ రంగనాథ్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కపట్లబండ యానాది గిరిజన గ్రామంలో జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాలతో రోప్స్ సంస్థ అధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలను నూతనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా మార్చేందుకు చొరవ చూపాలన్నారు. మండల అధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి విద్యతోనే సాధ్యమన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, గిరిజన సంక్షేమ అధికారి మూర్తి, రోప్స్ సంస్థ ఛైర్మన్ డా॥ ధనశేఖరన్, మేనేజర్ డా॥ పాల్‌రాజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్లు హరినాథరెడ్డి, సురేష్, జయప్ప, మైనార్టీ అధ్యక్షుడు నాసిర్, ఎఎంసి డైరెక్టర్ రఘుపతి, బిజెపి మండల అధ్యక్షుడు, జనసేన నేత ఉదయ్ కిరణ్, దళిత నేతలు పాల్గొన్నారు.

## అభాకాస్ పోటీల్లో శ్రీకాళహస్తి విద్యార్థుల ప్రతిభ

శ్రీకాళహస్తి డిసెంబర్ 29 ప్రభాతవార్త



జిల్లాస్థాయిలో తిరుపతిలో విశ్వం ఎడ్యుటెక్ వారు నిర్వహించిన మ్యాథ్స్ అభాకాస్ పోటీల్లో శ్రీకాళహస్తి పట్టణం ఢిల్లీ పబ్లిక్ పాఠశాల, ఆర్‌సిపి గురుకుల పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు విశిష్ట ప్రతిభను కనబరిచారు. జిల్లా స్థాయి మొత్తం ఈ పోటీలలో వెయ్యి మంది విద్యార్థులు పాల్గొనగా ఆర్‌సిపి పాఠశాల లో ఎనిమిదో తరగతి చదువు తున్న పాఠశాల విద్యార్థి జే.సంయుక్త మొదటి బహుమతి రాగా, ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో చదువు తున్న ఏడవ తరగతి విద్యార్థిని పి.హిమబిందు మ్యాక్స్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ద్వితీయ బహుమతి అందుకున్నారు. ఈ పోటీలలో సి.హెచ్ గుణశ్రీ,భార్గవ్‌కురెండవ బహుమతి లభించింది.అదేవిధంగా అభాకాస్ విజువలైజేషన్ ఢిల్లీ పబ్లిక్ పాఠశాల విద్యార్థి బి.నితిన్‌కు ద్వితీయ బహుమతి లభించింది. వారిని ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు కె.ఢిల్లీ బాబు, సుప్రజ, ఉపాధ్యాయులు నాగేశ్వరి, బాలసుబ్రమణ్యం,షేక్.షకీల,అరుణ,రోజా అభినందించి ఘనంగా సన్మానించారు. వారితోపాటు వారి తల్లిదండ్రులు కూడా ఉన్నారు.

## జల్లికట్టును ఆపాలంటూ కలెక్టర్‌కు గ్రామస్థుల వినతి

చంద్రగిరి, డిశంబర్ 29 ప్రభాతవార్త:

నూతన ఆంగ్ల సంవత్సరాది రోజున తమ గ్రామంలో నిర్వహించనున్న జల్లికట్టు సంబరాల కారణంగా కొంత మంది ప్రాణాలు పోగొట్టుకున్నారనీ, తీవ్రస్థాయిలో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నట్లు గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జలికట్టు సంబరాలను ఆపాలంటూ కొత్త శానంబట్ల గ్రామస్థులు సోమవారం గ్రీవెన్స్ పిటీషన్ ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు, అడిషినల్ ఎస్పీకి అందజేశారు. తమ గ్రామంలో గత నాలుగేళ్ళుగా జల్లికట్టు సంబరాలు నిర్వహిస్తున్నారు. జల్లికట్టు సంబరాల కారణ ంగా ఆనేక మంది ప్రమాదాలకు గురయ్యారనీ, నలుగురైదుగురు ప్రాణాలు పోగొట్టుకున్నారని గుర్తు చేశారు. జల్లికట్టులో తమ గ్రామానికి చెందిన పశువులే కాకుండా బయట ప్రాంతాల నుండి ఆవులు, ఎద్దులను పెద్దఎత్తున తీసుకువచ్చి పోటీలో నిలుపుతారని వివరించారు. జల్లికట్టు సంబరాలకు గ్రామంలో సిసి రోడ్లపై ఎర్రమట్టి నింపుతారనీ, తిరిగి మట్టిని తొలగించే క్రమంలో రోడ్డును ధ్వంసం చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా సంబరాల కారణంగా బయట ప్రాంతాల నుండి వచ్చే వ్యక్తులు తమ నివాసాలలో చోరీలకు పాల్పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. జల్లికట్టు తిలకించేందుకు వచ్చే జనం వదలి వెళ్ళే మద్యం బాటిళ్ళు, కెమికల్ మిశ్రమంతో కూడిన రంగులు, చెత్త, చెప్పులు తాము శుభ్రం చేసుకోవాల్సి వస్తుందన్నారు. అదేవిధంగా బయట ప్రాంతాల నుండి వచ్చే ఆవులు, ఎద్దులను తమ నివాసాల వద్ద కట్టిపెట్టడంతో అవి పైపులైన్లు, కొళాయిలు, ఇంటి ముందు గార్డెన్లను ధ్వంసం చేస్తున్నట్లు వివరించారు. సంబరాల నుండి తప్పించుకుపోయే ఎద్దులు, ఆవులు తమ పంట పొలాలపై పడి నాశనం చేస్తున్నట్లు పేర్కొన్నారు. తమ గ్రామంలో జల్లికట్టు సంబరాలను నిలువరించాలని కోరారు.

## గణనాధుని దర్శించుకున్న పలువురు హైకోర్టు న్యాయమూర్తులు

కాణిపాకం, డిసెంబర్ 29 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారిని సోమవారం పలు రాష్ట్రాలకు చెందిన హైకోర్టు న్యాయమూర్తులు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఈమేరకు పాటా ్న రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభిషేక్‌రెడ్డి, తెలంగాణా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామకృష్ణారెడ్డి,అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నీరజ్ తివారి, కర్నాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అశోక్ ఎస్.కినాగి, జస్టిస్ సందేశ్ కుటుంబసభ్యులతో కలసి వేర్వేరుగా కాణిపాకం స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఛైర్మన్ మణినాయుడు, ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. అలాగే వారు శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు.వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు.ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓలు రవీంద్రబాబు, ప్రోటోకాల్ ఏఈఓ ధనపాల్,సూపరెండెంట్లు కోదండపాణి,వాసు, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాలాజినాయుడు, రవి,చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వంద రోజుల సంసిద్ధతా కార్యక్రమాన్ని పరిశీలించిన ఎంఈఓ

కల్లూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త



మండలంలోని మంగళంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న వంద రోజుల సంసిద్ధతా కార్యక్రమాన్ని ఎంఈఓ సి. సిద్ధిరామయ్య పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేసారు. ఇప్పటి వరకు జరిగిన శాంన్ 1, శాంన్ 2 పరీక్షల జవాబు పత్రాలను పరిశీలించి విద్యార్థులతో సమీక్ష నిర్వహించారు. పదవ తరగతి ఇప్పటి వరకు పాఠశాలకు గైర్హాజరు కాకుండా హాజరైన విద్యార్థులను అభినందించి, రాబోవు పబ్లిక్ పరీక్షలలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలనిఆకాంక్షించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. ఫజురుల్లా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంపై దృష్టి : పెద్దిరెడ్డి

పుంగనూరు రూరల్, డిసెంబర్ 29 ప్రభాతవార్త



ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యా చరణ చేపడతామని మాజీ మంత్రి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. మున్సిపల్ కార్యాల యంలో సోమవారం ఆయన ఆధ్వర్యంలో ప్రజావేదిక నిర్వహించారు. పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజ లు హాజరై సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. గృహాల మంజూరు, వృద్ధులు, వికలాంగులకు పెన్షన్లు, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ తదితర మౌలిక వసతులపై ప్రజలు అర్జీలు సమర్పించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని ఎమ్మెల్యే పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యతతో తీసుకుని నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు.

## శైలేంద్ర కుమార్‌కు డాక్టరేట్

పుంగనూరు రూరల్, డిసెంబర్ 29 ప్రభాతవార్త



న్యాయవాది శైలేంద్ర కుమార్‌కు ఆసియా కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ డాక్టరేట్ అందించింది. పేదలు, బలహీన వర్గాల ప్రజలకు ఉచిత న్యాయ సహా యం అందిస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి, ఆంధ్రప్రదేశ్ భూమి హక్కు చట్టం 2023కు వ్యతిరేకంగా ప్రజల తరఫున నిరసనలు నిర్వహించి ప్రజా హక్కుల పరిరక్షణలో ముందుండి పనిచేశారు. న్యాయవాద వృత్తిలో ఎటువంటి ఫిర్యాదులు లేకుండా విధులు నిర్వర్తిస్తూ సమాజంలో విశ్వసనీయతను సంపాదిం చారు. ఆయన న్యాయ సేవలు, ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ శైలేంద్ర కుమార్‌కు డాక్టరేట్ ప్రదానం చేసింది. పలువురు న్యాయవాదులు, మిత్రులు, ప్రజలు ఆయనను అభినందించారు.

## మనోభావాలు దెబ్బతీస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

-పుంగనూరు ఇంటిలిజెన్స్‌పై ఎస్పీకి ఫిర్యాదు

చౌడేపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త



సోషియల్ మీడియా వేదికగా కుటుంబ మనోభావాలను దెబ్బతీస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండలంలోని పందిళ్ళపల్లి పంచాయతీ చుక్కావారిపల్లి వాల్మీకి సంఘ నాయకుడు ఆదినారాయణ జిల్లా ఎస్పీ తుషార్‌దూడికి ఫిర్యాదు చేసాడు. అతని కథనం మేరకు...పుంగనూరు తేదేపా మాజీ ఇన్‌ఛార్జీ మాదిరాజు వెంకట్రమణరాజు, ఆయన తనయుడు మాదిరాజు ప్రదీప్‌రాజులు ఈనెల 24న అమరావతిలో కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కలిశారు. నియోజకవర్గ సమస్యలను వివరించారని వివిధ పత్రికల్లో వార్తలు ప్రచురితమైనట్లు తెలిపాడు. వాటన్నంటినీ పెట్టుకొని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు " పుంగనూరు ఇంటిలిజెన్స్ "పేరుతో సోషియల్ మీడియా వేదికగా పలు పరుష పదాలను వాడారని ఎస్పీకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. తప్పుడు సమాచారాన్ని అందరికీ షేర్ చేస్తూ కుటుంబాల మనోభావాలను దెబ్బతీస్తున్నారనీ, వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా అడిషనల్ ఎస్పీ రాజశేఖర్‌రాజుకు వినతి పత్రాన్నందించినట్లు ఆదినారాయణ వివరించాడు.

## సహపాఠకురాలికి చేయూతనందించిన మిత్రబృందం

చౌడేపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త



తమతోపాటు చదువుకున్న మహిళలకు మిత్ర బృందం చేయూతనిచ్చిన సంఘటన చౌడేపల్లిలో చోటు చేసుకొంది. మండలంలోని శెట్టిపేట పంచాయతీ మేకలచిన్నేపల్లి ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన 2006-07 పూర్వపు విద్యార్థు ల్లో కృష్ణవేణి అనే మహిళ కెళవాతి వద్ద రోడ్డు పక్కనే అభయాంజ నేయస్వామి ఆలయాన్ని నిర్మించింది. అలనాటి స్నేహితులు, ఉపాధ్యాయులు రూ. 35వేలు విలువ చేయు వంట పాత్రలను ఆలయానికి విరాళంగా అందించారు.

## 85మంది ఉత్తమ కార్యకర్తలకు పురస్కారాలు

కుప్పం,డిసెంబర్ 29 ప్రభాతవార్త



సిఎం చంద్రబాబునాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు సుపరిపాలన లో తొలిఅడుగు కార్యక్రమంను విస్తృతంగా నిర్వహించిన 85మంది తెదేపా కార్యకర్తలకు సోమవారం స్థానిక తెదేపా కార్యాలయం లోప్రశంసాపత్రాలు, పురస్కారాలను అందిం చారు. కార్యక్ర మంలో ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, కార్పోరేషన్ ఛైర్మన్ రాజశేఖర్, మున్సిపల్ ఛైర్మన్ సెల్వ రాజ్, పార్టీ మండల అధ్యక్షులు రాజగోపాల్, కాణిపాకం వెంకటేష్, ఉదయ్‌కుమార్, వెంకట రమణ,సుబ్బు, నాలుగు మండలాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎం సార్ వస్తారు.. సమస్యలు పరిష్కరించండి

కుప్పం, డిసెంబర్ 29 ప్రభాతవార్త - కడ పి.డి.వికాస్ మర్మత్



జనవరి నెలాఖరులో సిఎం చంద్రబాబు నాయుడు కుప్పంలో పర్యటిస్తారని అప్పట ిలోగా అధికారులు సమస్యలు పరిష్కరిం చాలని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. సోమ వారం స్థానిక మండల కార్యాలయంలో పి.డి.ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించి వివిధ సమస్యలపై ప్రజలనుంచి వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికై అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుప్పం పర్యటనలో సిఎం చంద్రబాబు తప్పకుండా గ్రీవెన్స్‌పై సమీక్ష నిర్వహిస్తారన్నారు. ఆర్థిక, ఆర్థికేతర సమస్యలు వాటి పరిష్కారం ఏమేర జరిగిందనేవిషయంగా డివిజన్ అధికారులు నివేదికలు రూపొందించాలన్నారు. సమావేశంలో తహశీల్దార్లు చిట్టిబాబు, శివయ్య, ఎంపిడిఒ వెంకటేశ్వర్లు, డిఇలు గురవారెడ్డి, పురుషోత్తం, ప్రభాకర్, అధికారులు పాల్గొన్నారు.

## బిసి అధ్యక్షులుగా బాలాజీ నియామకం

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 29 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీకాళహస్తి నియోజకవర్గ అధ్యక్షుడిగా ఊరందూరు బాలాజీ నియమించినట్లు జిల్లా అధ్యక్షులు కంభం లోకయ్య సోమవారం తెలిపారు.ఈ మేరకు రాష్ట్ర బీసీ వెల్ఫేర్ సమావేశంలో బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు తిరుపతి నియోజకవర్గలా వారీగా అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగిందని దీనికి సంబంధించి శ్రీకాళహస్తి నియోజకవర్గం బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ నియోజకవర్గంలో బి.బాలాజీని ఎన్నుకోవడం జరిగిందన్నారు.

## వైకుంఠ ఏకాదశికి ఆలయాలు ముస్తాబు

కుప్పం,డిసెంబర్ 29 ప్రభాతవార్త

కుప్పం నియోజకవర్గంలోని పలు ఆలయాలు వైకు ంఠ ఏకాదశికి ముస్తాబైనాయి. గుడుపల్లె మండలం కనమనపల్లిలోని శ్రీశ్రీనివాసస్వామి ఆలయంలో వేకువజామున నుంచే భక్తులకు వైకుంఠవాకిలి దర్శనం కల్పించుటకు నిర్వాహకులు ఏర్పాట్లు చేపట్టారు. అలాగే మల్లప్పకొండ శ్రీ మల్లేశ్వరాలయంలో సైతం ప్రత్యేక పూజలు జరపనున్నారు. గుత్తార్లపల్లి శ్రీ తిమ్మరాయస్వామి ఆలయం, కుప్పం సమీపంలోని చప్పిడి గరుగులు వద్దగల శ్రీ ర ంగనాథసా ్వమి ఆలయాల్లో విశేష పూజలు జరుగుతాయి. అలాగే కుప్పం మండలం శ్రీ బేటరాయస్వామి ఆలయంలో సైతం ప్రత్యేక పూజలు, దర్శనం ఏర్పాటుచేశారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## తిరుపతిలో ఫిజిక్స్‌వాలా సౌజన్యంతో ఐఐటి-జెఇఇ,నీట్‌కు కోచింగ్

- విజయం విద్యాసంస్థల అధినేత డా.ఎం తేజోమూర్తి

చిత్తూరురూరల్, డిసెంబరు 29 ప్రభాతవార్త:



ప్రతిష్టాత్మకమైన ఐఐటి, మెడికల్ కళాశాలలలో ప్రవేశానికి నిర్వహించే ఐఐటి-జెఇఇ/నీట్ పరీక్షలకు భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన ఢిల్లీకి చెందిన ఫిజిక్స్‌వాలా విద్యాసంస్థ, చిత్తూరు విజయం విద్యాసంస్థ సంయుక్తంగా తిరుపతిలో రాబోవు 2026-27 విద్యాసంవత్సరం నుంచి కోచింగ్ ఇవ్వడానికి ఒప్పందం చేసుకొన్నట్లు విజయం విద్యాసంస్థల అధినేత డా.ఎం. తేజోమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన విద్యార్థుల అవగాహన సదస్సులో ఫిజిక్స్‌వాలా, బెంగళూరు విభాగం అధిపతి దేవాన్ష్, ఐఐటి-జెఇఇ విభాగాధిపతి సుమీత్‌సింగ్‌లు కోచింగ్ ప్రాధాన్యత, ప్రణాళిక, పరీక్షావిధానం, విద్యార్థుల సంసిద్ధత, ప్రాముఖ్యతల గురించి కూలంకుశంగా వివరించారు. డా.ఎం.తేజోమూర్తి మాట్లాడుతూ తమ విద్యాసంస్థ రాబోవు విద్యాసంవత్సరం నుంచి ఫిజిక్స్‌వాలాతో కలసి తిరుపతిలో తమ శాఖను విస్తరించనున్నామని, రాయలసీమ ప్రాంతం అంతటికి ఐఐటి-జెఇఇ/నీట్ కోచింగ్‌కు ఇవ్వడం ద్వారా ఈ ప్రాంతం నుంచే ఎక్కువ మెడికల్, ఐఐటి సీట్లు సాధించవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయం అకడమిక్ డైరెక్టరు డా.ఎం.శైలజమూర్తి, అధ్యాపకులు పాల్గొనగా పెద్దఎత్తున విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తమ సందేహాలను నివృత్తి చేసుకొన్నారు.

## భూ రీసర్వే పై ఆకనంబట్టులో గ్రామసభ

పూతలపట్టు, డిసెంబర్ 29, ప్రభాతవార్త




మండల పరిధిలో ఉన్న ఆకనంబట్టులో భూ సర్వే పై గ్రామ సభ నిర్వహించారు. జనవరి రెండో తేదీ నుండి ఆకనంబట్టు గ్రామ పంచాయతీలో భూ సర్వే నిర్వహించనున్నట్లు తాసిల్దార్ రమేష్ బాబు తెలిపారు. గ్రామంలో సుమారు 619 మంది రైతులు ఉండగా రోజుకి 20 ఎకరాలు చొప్పున సర్వే చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రమేష్ బాబు మాట్లా డుతూ ఆకనంబట్టు గ్రామంలోని ఎలాంటి భూసమ స్యలు ఉన్న ఈ సర్వే జరిగే సమయంలో మా దృష్టికి వచ్చినట్లు అయితే పరిష్కరించి ఎవరికీ ఎలాంటి సమస్య లేకుండా సర్వే చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి మునికృష్ణ, వైస్ ఎంపీపీ ద్వారకనాథ్ రెడ్డి, సర్పంచ్ ఎంఎస్ మణి, వీఆర్వో, సర్వేయర్లు గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధ్యం

..ఏఎంసి ఛైర్మన్ జిఎం రాజు

రామకుప్పం,డిసెంబర్ 29 ప్రభాతవార్త

రైతులు ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చు అని ఏఎంసి ఛైర్మన్ జిఎం రాజు పేర్కొన్నారు. సోమవారం స్థానిక శ్రీ శక్తి భవనం వద్ద రైతులతో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూరగాయల సాగులో ప్రకృతి అందించిన కషాయాలతో పంటలపై పిచికారి చేసుకొని అధిక దిగుబడి సాధించవచ్చున్నారు. దీంతో కూరగాయలు ప్రజలు తినడం వల్ల మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలో కూరగాయల సాగుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, త్వరలో మినీ ఎయిర్ స్ట్రిప్ నిర్మాణంతో ఇతర దేశాలకు ఎగుమతులతో ఇక్కడి రైతులు ఆర్థిక అభివృద్ధి చెందుతారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు సీతాపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మునేంద్ర నాయక్, పవన్ కుమార్, క్లస్టర్ కో ఇన్చార్జ్ శంకరాచలం, అల్లిశీన, హనుమంతు, హార్టికల్చర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేపు బోయినపల్లిలో పౌరహకుల దినోత్సవం

శాంతిపురం డిసెంబర్ 29 ప్రభాతవార్త

మండలంలోని బోయినపల్లి ఎస్సీ కాలనీలో ఈ నెల 31వ తేదీ ఉదయం 10:30 గంటలకు పౌర హక్కుల దినోత్సవం గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ప్రకాష్ బాబు తెలిపారు .ఈ సమావేశానికి దళిత సంఘాల నాయకులు ,అన్ని శాఖల అధికారులు తప్పక హాజరుకావాలని ఆయన కోరారు.

## డిగ్రీ ఫలితాల్లో మెరిసిన సివిఆర్‌ఎం విద్యార్థులు

వి.కోట, డిసెంబర్ 29 ప్రభాతవార్త:



ఇటీవల ఎస్ వి యూనివర్సిటీ పరిధిలో విడుదలైన రెండవ సెమ్ డిగ్రీ ఫలితాల్లో వి.కోట సివి.ఆర్.ఎమ్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు.బిఎస్సీ కంప్యూటర్ విభాగంలో కోమల 8.73 శాతం, బీకాంలో భువనేశ్వరి 8.53 శాతం, బీఎస్సీ జువాలజీ లో స్రవంతి 8.11 శాతం మార్కులతో మండల్ టాపర్గా నిలిచారు.ఈ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల మేనేజ్మెంట్,ప్రిన్సిపాల్ డాక్టర్ యుగంధర్ రెడ్డి తో పాటు లెక్చరర్లు అభినందించారు.

## నేడు గిరిజన గ్రామాలలో వైద్య శిబిరాలు

సోమల డిసెంబర్ 29 (ప్రభాతవార్త)

మండలంలోని ఇరికిపెంట పంచాయతీ గువ్వలగుట్ట యానాది వాడలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి జై సింహా తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గిరిజన వికాస్ 2 కార్యక్రమంలో భాగంగా మండలంలో ఒక గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించేలా ప్రణాళికలు నిర్వహించారు.గువ్వల గుట్ట వ్యాధి వాడలో వైద్య శిబిరం నిర్వహిం చడంతోపాటు గిరిజనులు సంక్షేమం కోసం చేపట్టాల్సిన పథకాలు పూర్తి మండల స్థాయి అధికారులు చర్చిస్తారు

## వేలంపాట నిర్వహణకు దండోరా

సోమల డిసెంబర్ 29 (ప్రభాతవార్త)

అన్నెమ్మ గారి పల్లి, పేటూరు పంచాయతీలో చెరువుల్లో చేపలు పట్టేందుకు వేలం బాటలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు. జనవరి మూడో తేదీ ఉదయం పేటూరు పంచాయతీ బసవ పల్లి లో సర్పంచి ఎంపిటీసీల ఆధ్వర్యంలో వేలం నిర్వహిస్తారు. అలాగే మధ్యాహ్నం అన్నెమ్మ గారి పల్లి పంచాయతీ సచివాలయం నందు మధ్యాహ్నం వేలంపాటలు నిర్వహిస్తారని తెలిపారు. వేలంపాటలో పాల్గొనేవారు పంచాయతీ షరతులకు లోబడి వేలంపాటలో పాల్గొనాల్సి ఉంది

## తమిళనాడు శివాలయంలో ఎమ్మెల్యే పూజలు



**చిత్తూరురూరల్, డిసెంబరు 29 ప్రభాతవార్త:** తమిళనాడులోని ప్రసిద్ధ తిరువక్కారై శివాలయంలో ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ పూజలు నిర్వహించారు. సోమవారం ఉదయం ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఆలయ అధికారులు, వేదపండితులు సాదరంగా స్వాగతం పలికి పూజలు చేయించారు. అనంతరం ఆలయ మర్యాదల ప్రకారం తీర్థప్రసాదాలు, స్వామివారి ఆశీర్వచనాలు అందించారు. ఎమ్మెల్యే వెంట డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, కాజూరుబాలాజీ, జి సురేష్, ఎన్ఆర్ఐ రవి తదితరులు వున్నారు.

## పాండిచ్చేరిలో ఎమ్మెల్యేకు ముందస్తు జన్మదిన వేడుకలు

చిత్తూరురూరల్, డిసెంబరు 29 ప్రభాతవార్త:



చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్‌కు ముందస్తు జన్మదిన వేడుకలను జిజెఎం సెల్వ ఆధ్వర్యంలో పాండిచ్చేరిలో ఘనంగా నిర్వహించారు. శనివారం రాత్రి ఓసియన్ స్ప్రే రిసార్ట్‌లో స్థానిక పార్టీ నాయ కులు, పారిశ్రామికవేత్తలు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే కు పూలకిరీటాలు, గజమాలలు, శాలువలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## జిజెఎం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఓంశక్తి భక్తులకు ఉచిత బస్సు

చిత్తూరురూరల్, డిసెంబరు 29 ప్రభాతవార్త:



గుడిపాలమండలం, నంగమంగళం గట్రాళ్లమిట్ట గ్రామ పంచాయతీలకు చెందిన ఓంశక్తి భక్తులు మేల్మరు వత్తూరు వెళ్లడానికి జిజెఎం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత బస్సును ఏర్పాటుచేఎసారు. సోమవారం ఉదయం బస్సుయాత్రను జిజెఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టరు గురజాల చెన్నకేశవులునాయుడు పూజలు నిర్వహించి బస్సుయాత్రను ప్రారంభించారు. కాగా గత మూడేళ్లగా తమ యాత్రకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్న సంస్థ ఛైర్మెన్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, డైరెక్టర్ గురజాల చెన్నకేశవులునాయుడు ఓంశక్తిభక్తులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు దిగువపల్లిలో గిరిజన వికాసం

చౌడేపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త

మండలంలోని దిగువపల్లి పంచాయతీ ఆర్ఆర్‌కాలనీలో ఈనెల 30న గిరిజన వికాసం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ లీలామాధవి తెలిపారు. ఎస్టీకాలనీలో ఆరోగ్య వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామనీ, అదే విధంగా చిన్న వయస్సులోనే గర్భం దాల్చితే కల్గే అనర్థాలు, ఆధార్‌కార్డుల నమోదు కార్యక్రమాలు వంటివి నిర్వహిస్తామన్నారు.

**జనవరి 3న సర్వసభ్య సమావేశం :** జనవరి 3న సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపిడిఒ లీలామాధవి తెలిపారు. స్థానిక మండల పరిపాలనా భవనంలో జరిగే సమావేశానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు తమ రికార్డులతో హాజరు కావాలన్నారు.

# శ్రీ చెంగాళమ్మ క్యాలెండర్ ఆవిష్కరణ

## యోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలి : ఎమ్మెల్యే విజయశ్రీ

సూళ్లూరుపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త



సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాత పరమేశ్వరి దేవస్థానం వారు ముద్రించిన నూతన ఆంగ్ల సంవత్సరాది క్యాలెండర్‌ను సోమవారం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అమ్మణ్ణి వివిధ రూపాలతో ఈ క్యాలెండర్‌ను ముద్రించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ నూతన ఆంగ్ల సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని అమ్మణ్ణిని కోరుకుంటున్నట్లు తెలిపారు. అలాగే నియోజకవర్గ ప్రజలందరికీ ఆంగ్ల సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలావుంటే శ్రీ చెంగాళమ్మ క్యాలెండర్లను 2025, 2026 సంవత్సరాల్లో దేవస్థానం పాలక మండలి లేకుండానే ఆవిష్కరించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు పూర్తయినప్పటికీ ఇప్పటివరకు దేవస్థానానికి వివిధ కారణాలతో ట్రస్టు బోర్డు నియామకం జరగలేదు. దీంతో బోర్డు లేకుండానే ఎమ్మెల్యే చేతుల మీదుగానే ఈ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ ఆకుతోట రమేష్, ఎఫ్ఎస్‌సిఎస్ ఛైర్మన్ ఎజి కిషోర్, టిడిపి నేతలు తిరుమూరు సుధాకర్‌రెడ్డి, పి.మాధవనాయుడు, సురేష్‌నాయుడు, పాముూరు మునుస్వామి, కె.శ్రీధర్, అలీభాయ్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

## పనబాకను కలిసిన వేనాటి సతీష్‌రెడ్డి

సూళ్లూరుపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త



తిరుపతి తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షురాలిగా నియమితులైన కేంద్ర మాజీమంత్రి పనబాక లక్ష్మిని సోమవారం టిడిపి తిరుపతి పార్లమెంటరీ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుపతిలో పార్టీ అధ్యక్షురాలిగా ఆమె బాధ్యతలు చేపడుతున్న నేపథ్యంలో సతీష్‌రెడ్డి ఆమెను అభినందించి సన్మానించారు. నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి తమవంతు సహకరిస్తామని పనబాక లక్ష్మికి తెలిపారు.

## పనబాక లక్ష్మిని కలిసిన ఓజిలి టిడిపి నేతలు

ఓజిలి, డిసెంబర్ 29 ప్రభాతవార్త



తిరుపతి పార్లమెంట్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలిగా నియమితులైన కేంద్ర మాజీమంత్రి, టీటీడీ బోర్డు సభ్యురాలు డాక్టర్ పనబాక లక్ష్మిని తిరుపతిలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో ఓజిలి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కలిశారు. ఓజిలి మండల టిడిపి అధ్యక్షులు గుజ్జల పూడి విజయకుమార్‌నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు పాదర్తి ప్రకాశ్‌నాయుడు, ఎఎంసి డైరెక్టర్ దువ్వూరు పవిత్రారెడ్డి, కిరణ్ తదితరులు మర్యావపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు.

## రుద్రవరంలో రీసర్వే గ్రామసభ

కోట, డిసెంబర్ 29 ప్రభాతవార్త



రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రీసర్వే గ్రామసభను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోట మండల తహశీల్దార్ కె.జయజయరావు కోరారు. సోమవారం కోట మండలం రుద్రవరం గ్రామంలో రీసర్వే గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుద్రవరం రెవెన్యూ గ్రామంలో రైతులకు సంబంధించి ఏమయినా రికార్డుల పరంగా పొరపాట్లు జరిగి ఉంటే వినతిపత్రాలు అందజేయాలని కోరారు. రీసర్వేకి రైతులు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మల్లికార్జునరావు, సర్వేయర్ గోపీనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు : డిఎస్పీ గీతా కుమారి

గూడూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త



నూతన సంవత్సర వేడుకల్లో ఎవరైనా అల్లర్లకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పి గీతా కుమార్ సూచించారు. ముందుగా గూడూరు డివిజన్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డిఎస్పి మాట్లాడుతూ 31వ తేదీ రాత్రి ఎవరైనా బైక్ రేసింగ్ నిర్వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటానని, రోడ్లపై కేకులు కట్ చేయరాదు, డిజేలు భారీ శబ్దాలతో స్పీకర్లు డాన్స్ కార్యక్రమాలు నిర్వహించరాదన్నారు. తల్లిదండ్రులు చిన్న పిల్లలకు స్కూటర్లు ఇవ్వవద్దు ప్రమాదాల జరిగితే తల్లిదండ్రులపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. నూతన సంవత్సర వేడుకల పేరుతో శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ముగ్గులు వేసేటప్పుడు మహిళల అప్రమత్తంగా ఉండాలి మెడలో విలువైన ఆభరణాలు ధరించవద్దు అన్నారు. పండుగల సందర్భంగా సొంత గ్రామాలకు వెళ్ళేటప్పుడు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో తెలియజేయండి, దొంగతనాలు జరగకుండా ఇంటిపై నిఘ ఉంచుతామన్నారు.

## ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోండి: సీఐ

సూళ్లూరుపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త

సూళ్లూరుపేట పోలీసు సర్కిల్ పరిధిలో ప్రజలు ప్రశాంతంగా నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలను జరుపుకోవాలని సీఐ మురళీకృష్ణ సోమవారం తెలిపారు. పోలీసులు అడుగడుగునా ఆంక్షలు విధించి ఉన్నారని, తిరుపతి జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున ప్రజలందరూ పోలీసు నిబంధనలను పాటించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా డిసెంబర్ 31న రాత్రి 10 గంటల తర్వాత మ్యూజిక్ సిస్టమ్స్ వాడకూడదని, ప్రతి వాహనాన్ని పోలీసులు తనిఖీలు చేస్తారని తెలిపారు. అలాగే అశ్లీల నృత్యాలు, హోర్డింగ్‌లలో అశ్లీలత ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

## నూతన సంవత్సర వేడుకల్లో అల్లర్లకు పాల్పడే వారిపై చర్యలు

వెంకటగిరి, డిసెంబర్ 29, ప్రభాతవార్త

ఈ నెల 31వ తేదీ అర్ధరాత్రి నూతన సంవత్సర సందర్భంగా అల్లర్లకు పా ల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని సీఐ ఏవి రమణ హెచ్చరించారు. వెం కటగిరి సర్కిల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి మండలాల్లో 31వ తేదీ. జనవరి ఒకటో తేదీ పోలీసు నిఘా ఉంటుందని చెప్పారు. మద్యం సేవించి వాహనాలను నడిపిన, త్రిబుల్ రైడింగ్ చేసినా చర్యలు తీసుకుంటామన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి సాగర్ కుమార్

గూడూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త




నాడు మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో వ్యవసాయ శాఖా మంత్రిగా నేడు జాతీయ రాజ్యాంగ దినోత్సవం పోటీల్లో జిల్లా స్థాయిలో గూడూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న పి. సాగర్ కుమార్ ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎందరో గొప్ప వ్యక్తుల మన్ననలు పొందారు. విద్యార్థులు అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారు. ఇటీవల జరిగిన జాతీయ వినియోగదారుల దినోత్సవం 2025 కార్యక్రమంలో పాల్గొని, తిరుపతి జిల్లా స్థాయిలో వక్తృత్వము నందు ప్రధమస్థానం పొందినాడు. అంతకాకుండా రూ. 5000 నగదు బహుమతిని కైవసం చేసుకున్నారు. విజయవాడ నందు జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని తనదైన ప్రతిభను కనబరచి, అందరి మన్ననలు పొందాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం. భారతి, విద్యార్థిని ప్రశంసించి ప్రత్యేక బహుమతిని అందించారు.

## నెల్లూరులో గూడూరు విలీనంపై సర్వత్రా హర్షం

కోట, డిసెంబర్ 29 ప్రభాతవార్త

గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో విలీనం చేస్తూ రాష్ట్ర కేబినెట్ తీర్మానం చేయడంపై కోట మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత మూడేళ్ల క్రితం అశాస్త్రీయంగా వైసీపీ ప్రభుత్వం గూడూరు నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో కలపడంతో ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడ్డారు. పరిపాలన పరంగా ఎన్నో సంవత్సరాల నుంచి వాకాడు సర్కిల్ కార్యాలయం వాకాడులో ఉంది. ప్రస్తుతం వాకాడు మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపడంతో సర్కిల్ కార్యాలయం ఎక్కడ అనేది చర్చనీయాంశంగా ఉంది. అదేవిధంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అనేక సంవత్సరాల నుంచి కోటలో ఉంది. ప్రస్తుతం వాకాడు, చిట్టమూరు మండలాలను తిరుపతి జిల్లాలో కలపడంతో ఆ మండలాల ప్రజలు రిజిస్ట్రార్ కార్యాలయానికి తిరుపతి జిల్లాకే వెళ్లాల్సి వస్తుంది. అలాగే ఎన్నో సంవత్సరాల నుంచి ట్రెజరీ కార్యాలయం వాకాడులో ఉంది. ఈ క్రమంలో కోట మండల ఉద్యోగులు వాకాడు ట్రెజరీ కార్యాలయానికి వెళ్లాల్సి వస్తుంది. అయితే ప్రస్తుతం వాకాడు మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపడంతో కోట ప్రాంత ఉద్యోగులు జీతభత్యాల కోసం ఎక్కడికి వెళ్లాలనేది చర్చనీయాంశమైంది. కోట, వాకాడు మండలాల ప్రజలు అన్నదమ్ముల్లా కలిసి మెలిసి అనేక సంవత్సరాలు బంధాలు కొనసాగించారు. ప్రస్తుతం రెండు మండలాలను విడదీయడం ఎంతో బాధాకరమని పలువురు ఉద్యోగులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొత్తంమీద కోట మండల ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి అభినందనలు తెలుపుతున్నారు.

## అర్హులందరికీ ఉపాధి హామీ పనులు కల్పించాలి : ఎంపిపి

నాయుడుపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అర్హులైన వారందరికీ ఉపాధి హామీ పనులు కల్పించాలని నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి అన్నారు. సోమవారం నాయుడుపేట మండలం లోని పూడేరు సచివాలయం వద్ద జరిగిన ఎన్ఆర్ఈజీఎస్ సామాజిక తనిఖీ గ్రామ సభలో ఆమె పాల్గొన్నారు. ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి మాట్లాడారు. ఉపాధి హామీ పథకం కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని అన్నారు. మస్టర్ల నమోదులో అక్రమాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లోనే ఉపాధి హామీ పనులు చేపట్టి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శేఖర్, ఎన్ఆర్ఈజిఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా టిడిపి అధ్యక్షురాలు పనబాక లక్ష్మికి ఘన సన్మానం

తడ, డిసెంబర్ 29 ప్రభాతవార్త



తిరుపతి జిల్లా టిడిపి అధ్యక్షురాలుగా ప్రమాణ స్వీకారం చేసిన మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి ్మకి టిడిపి సీనియర్ నాయకులు వేనాటి సతీష్ రెడ్డి, కామిరెడ్డి మురళి రెడ్డి శుభాకాం క్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. జిల్లా కమిటీలో జిల్లా అధికార ప్రతినిధిగా కామిరెడ్డి మురళి రెడ్డికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు నీలకంఠం, శివాజీ, నాపముని రాజ, రమేష్, శరత్‌లు పాల్గొన్నారు.

## మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

తడ, డిసెంబర్ 29 ప్రభాతవార్త

ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకంపై శిక్షణ కార్యక్రమం సోమవారం తడ మండలం వెలుగు కార్యాలయం నందు నిర్వహించారు ఈ కార్యక్రమానికి గ్రామ సంఘం సహాయకులు మరియు గ్రామ సంఘం అధ్యక్షులు హాజరయ్యారు తడ వెలుగు ఏ పి ఎమ్ రాజారెడ్డి మాట్లాడుతూ సీడ్ క్యాపిటల్ పొందిన లబ్ధిదారులందరూ పీఎం ఎఫ్ఎంఇ ద్వారా వ్యాపారాన్ని సమూన్నత స్థాయికి తీసుకువెళ్లాలని తద్వారా అధికంగా ఆదాయాన్ని పొందవచ్చు అని మరియు పెద్ద వ్యాపారస్తులకు దీటుగా పోటీగా మహిళలను నిలబెట్టడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిసిలు అకౌంటెంట్ పాల్గొనడం జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

దొరవారిసత్రం, డిసెంబర్ 29, ప్రభాతవార్త



మండలంలోని శ్రీధన మల్లి గ్రామానికి డామ్మాయి వంశీ (30) సుళ్ళూరుపేట నుండి నాయుడుపేటకు వెళుతున్న సమయంలో నెలబల్లి వాసమ్మ గుడి దగ్గర ముందుగా వెళుతున్న లారీని ఢీకొనడంతో అపరిమారక స్థితిలోకి వెళ్ళగా తిరుపతి హాస్పిటల్ తరలించారు. హాస్పిటల్‌లో కొద్దిసేపటికి మృతి చెందాడని వారి బంధువులు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ అజయ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## దౌర్జన్యంగా పొలంను ఆక్రమిస్తున్నారని ఫిర్యాదు

బాలాయపల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త



మండలంలోని జయంపు గ్రామానికి పొదల కూరు వెంకటేశ్వర్లు నాయుడు, పొదలకూరు సాయి సందీప్ తమ పొలం పండ్లూరు కృష్ణారెడ్డి, లక్ష్మిప్రసూనలు తాసిల్దార్ విజయ లక్ష్మికి ఫిర్యాదు చేశారు. జయంపు గ్రామంలో సర్వే నెంబర్ 158లో ఉన్న తమ సొంత పొలంకు హైకోర్టు మధ్యాంతర ఉత్తరాలు ఇచ్చి ఉన్న వారు దౌర్జన్యంగా ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నట్లు

## తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

నాయుడుపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త

సోమవారం నాయుడుపేట తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను ఐదు రోజుల్లోనే భూమిని సర్వే చేయించి మీకున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని తాసిల్దార్ రాజేంద్ర అర్జీదారులకు భరోసా ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో 8 రెవెన్యూ సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. భీమవరం, అరవ పెరిమిడి, పుదూరు, నాయుడుపేట, పలు గ్రామాల ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని అర్జీలను సమర్పించడంతో తాసిల్దార్ వాటిని క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించి న్యాయం చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ చరణ్, హౌసింగ్ ఏఈ, శ్రీనివాసులు సిడిపిఓ, అగ్రికల్చర్ ఏఈఓ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అధ్యక్షురాలు పనబాక లక్ష్మికి ఘన సన్మానం

నాయుడుపేట, డిసెంబర్ 29, ప్రభాతవార్త



తిరుపతి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు పనబాక లక్ష్మికి ఘన సన్మానం జరిగింది. సోమవారం తిరుపతి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆమె ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పనబాక లక్ష్మికి శాలువాలు, కప్పి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరు పార్లమెంటు టిడిపి మహిళా అధ్యక్షురాలు, విజయవాడ కనకదుర్గమ్మ గుడి కమిటీ సభ్యులు పనబాక భూలక్ష్మి దంపతులు, టిడిపి లీగల్ సెల్ న్యాయవాది, నెల్లూరు డిస్టిక్ కోర్టు సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పనబాక గంగరాజు, టిడిపి నాయకులు పనబాక గంగబాబు, కుదిరి రవి తదితరులు పనబాక లక్ష్మికి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఫోటో

## సివిఏపి న్యూస్ లెటర్‌ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే రామకృష్ణ

వెంకటగిరి, డిసెంబర్ 29, ప్రభాతవార్త



నియోజకవర్గ సివిఏపి యూనిట్ ద్వారా రూపొందించిన న్యూస్ లెటర్‌ను శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సివి ఏపి యూనిట్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు, ప్రభుత్వ అభివృద్ధి పథకాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో న్యూస్ లెటర్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. సివిఏపి యూనిట్ చేస్తున్న సేవలను అభినందిస్తూ, ఇలాంటి సమాచార ఆధారిత కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి సివిఏపి యూనిట్ సిబ్బంది, వెంకటగిరి యంగ్ ప్రొఫెషనల్ చెంచయ్య గెరిటి, అరగొండ పృద్వి రాజ్, కె సాయి కృష్ణ, కె. రేఖ, టీ రవి, వై సుమలత తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

### - హిందూ సమ్మేళన ఆహ్వాన సమితి సభ్యులు పిలుపు

గూడూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త



స్థానిక శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో హిందూ సమ్మేళన ఆహ్వానాన్ని సమితి సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కంటి రామ్మోహన్ రావు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశం మొత్తం హిందూ సమ్మేళనం కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా గూడూరు నగరం నందు జనవరి 3వ తేది డాక్టర్ సి.ఆర్ రెడ్డి కళ్యాణ మండపం నందు హిందూ సమ్మేళనం కార్యక్రమం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు మురళి రెడ్డి మాట్లాడుతూ హిందూ సంఘటితం కోసం 100 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆర్ఎస్ఎస్ శతజయంతి వేడుకలు జరుపుకోవడం ఆనందం అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూజ్యులు శ్రీశ్రీశ్రీ కమలానంద భారత స్వామి వారు వచ్చి ఆశీర్వచనం ఇస్తారు అన్నారు. గూడూరు నగర పరిసర ప్రాంత హిందువులందరూ ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆహ్వానాన్ని అందరూ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన సమితి సభ్యులు జీవీఎస్ పవన కుమార్, సాయి విద్యానికేతన్ సంస్థలు బాడోలు వెంకటేశ్వర్లు, మన్నూరు మల్లికార్జున, సనత్ కుమార్ రెడ్డి, మయూరి శ్యామ్, కోట రామారావు, సోమిశెట్టి చెంచురామయ్య, ఎస్ ఎల్ఎన్ స్వామి, దయాకర్, మనోహర్ పాల్గొన్నారు.

## పనబాక లక్ష్మిని కలిసిన మండల నాయకులు

బాలాయపల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త



టిడిపి కార్యాలయంలో పార్లమెంటు అధ్యక్షులు పనబాక లక్ష్మిని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. పనబాక లక్ష్మి సత్కరించి పుష్పగుచ్చాలు అందజేశారు. మండల పార్టి అధ్యక్షుడు రాయి సత్యం నాయుడు, ఏఎంసి డైరెక్టర్ ప్రసాద్ నాయుడు, సిపి నాయుడు, సతీష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు జడపల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశికి కల్యాణ వెంకన్న ఆలయం ముస్తాబు

నారాయణవనం, డిసెంబర్ 29 ప్రభాతవార్త :





మండలకేంద్రంలోని నారాయణవనంలో వెలసిన పద్మావతీదేవి సమేత కల్యాణవేంకటేశ్వరుని ఆలయాన్ని టిటిడి అధికారులు మంగళవారం వైకుంఠ ఏకాదశి, 31వతేది బుధవారం వైకుంఠ ద్వాదశి ద్వారా ప్రవేశంను పురస్కరించుకొని అన్నివిధాలుగా ముస్తాబు చేసినట్టు ఆలయ పర్యవేక్షకులు నాగరాజు తెలిపారు. ఏకాదశి వేడుకలను పురస్కరించుకొని తెల్లవారుజామున 4.30గంటల నుంచి తిరుప్పావై ప్రవచనంతో శ్రీవారిని మేల్కొలిపిన తర్వాత భక్తులకు దర్శన భాగ్యం కల్పించడం జరుగుతుందన్నారు. అ అలాగే 30వతేది మంగళవారం ఉదయం 9.00 గంటలకు ఆలయంలోనే ఊరేగించి ఉత్తర ద్వాదశి ద్వార ప్రవేశ దర్శనం కల్పించడం జరుగుతుందన్నారు.

## అప్పలాయగుంటలో విస్తృత ఏర్పాట్లు





వడమాలపేట, డిసెంబరు 29 ప్రభాతవార్త:

వైకుంఠ ఏకాదశి, నూతన సంవత్సరంను పురస్కరించుకుని వడమాలపేట మండలంలోని అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరుని ఆలయం వద్ద విస్తృత ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. మంగళవారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని టీటీడీ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక క్యూ లైన్లు, చలువ పందిళ్లు వేశారు. వైకుంఠ ద్వారం ఏర్పాటు చేసి వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించనున్నారు. మంగళవారం అర్ధరాత్రి 1.30 గంటలకు తిరుప్పావైతో స్వామివారిని మేల్కొలిపి, ధనుర్మాస కైంకర్యాలు నిర్వహిస్తారు. అనంతరం భక్తులకు సర్వదర్శనానికి అనుమతిస్తారు.

## సమన్వయం సమర్థతతో పర్వదినాలను విజయవంతం చేద్దాం: ఎస్పీ

చంద్రగిరి, డిశంబర్ 29 ప్రభాతవార్త:



శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి, జనవరి ఫస్ట్ ఏర్పాట్లను సోమవారం జిల్లా ఎస్పీ సుబ్బ రాయుడు పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆలయ పర సరాలను, క్యూలైన్లను, ఆలయం లోపలి పరిసరాలను, వైకుంఠ వాకిలిని, స్వామివారి సన్నిధి వంటిఅన్ని ముఖ్యమైన ప్రదేశాలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి రోజున, నూతన ఆంగ్ల సంవత్సరాధి రోజున భక్తుల తాకిడి అత్యంత ఎక్కువగా వచ్చే అవకాశం వుంటుదన్నారు. ఆలయ ఉద్యోగులు, పోలీసులు పరస్పర సమన్వయం, సమర్థతతో పనిచేసి పర్వదినాలను విజయవంతం చేద్దామని అన్నారు. ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి మాట్లాడుతూ ఆలయంలో వైకుంఠ ఏకాదశి రోజున మాత్రమే వైకుంఠ ద్వారం తెరచివుంచుతామని అన్నారు. 30వ తేదీన వేకువజామున 2.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు తిరిగి నైవేద్య విరామ అనంతరం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు భక్తులకు సర్వదర్శనం అనుమతిస్తామన్నారు. అదేవిధంగా జనవరి ఫస్ట్‌న వేకువజామున 4 గంటల నుండి సాయంత్రం 4 వరకు తిరిగి 5 గంటల నుండి రాత్రి 8.30 గంటల వరకు భక్తులకు సర్వదర్శనం అనుమతిస్తామన్నారు.




**తిరుపతి నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కమిషనర్ ఎన్.మోర్య ని కలసి పుష్పగుచ్ఛం అందిస్తున్న శారదా దేవి.**

**ప్రభాతవార్త - తిరుపతి**

## సిఎంకు శివయ్య ప్రసాదాలు:శేష వస్త్రాలు

శ్రీకాళహస్తి, డిసెంబర్ 29 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు సోమవారం జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మెన్‌గా నియమితులైన రెడ్డివారి గురువారెడ్డి సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబును కలసి వాయులింగేశ్వరుని తీర్థ ప్రసాదాలను, అమ్మవారి శేష వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశ దేశ నిర్ధేశం చేస్తూ తెలుగుదేశం పార్టీకి నిరంతరం సేవలందించిన వారికి గుర్తింపు ఉంటుందన్నారు. నామినేటెడ్ పదవులు అలంకారం కాదని బాధ్యతగా పని చేయాలని ముఖ్యమంత్రి సూచించినట్లు గురువారెడ్డి తెలిపారు. కష్టపడి పని చేసి పార్టీకి ప్రజల్లో మంచిపేరు తీసుకురావాలని సూచించారు. నియోజకవర్గంలో చోటు చేసుకుంటున్న పరిస్థితిపై సమగ్ర నివేదిక అందించినట్లు తెలిసింది.

## శివయ్యసేవలో తరుణ్‌చుగ్

శ్రీకాళహస్తి, డిసెంబర్ 29 ప్రభాతవార్త



దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుని సోమవారం జాతీయ భారతీయ జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ దర్శించుకున్నారు. వారు శ్రీకాళహస్తికి రాగా రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్ సారధ్యంలో అతిధి గృహం వద్ద ఘనస్వాగతం ఏర్పాటు చేసారు. ఆలయంలో వెలసిన స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్నఆయనకు మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. స్వామి అమ్మవార్ల చిత్రపటాలను కోలా ఆనంద్ అందించారు. ఆయనతో పాటు తిరుపతిజిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి ఉన్నారు. స్థానికంగా స్వాగతం చెప్పిన వారిలో పట్టణ పార్టీ అధ్యక్షుడు హరీష్‌కుమార్‌రెడ్డి, కోనేటి అయ్యప్ప, సజ్జాహరీష్, సిద్దురాయల్, శ్రీధర్, రవిరాయల్, దీపక్ యాదవ్, తదితరులున్నారు.